# మనం

# విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

గురువారం | 19 | సెప్టెంబర్ | 2024 పేజీలు: 8




## జిల్లాలోని లేఅవుట్లను పరిశీలించిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండీ రాజాబాబు



2



## యార్లగడ్డను కలసిన అక్కినేని నాగార్జున

2

## స్వచ్ఛతా స్వభావం, స్వచ్ఛతా సంస్కారం

# పరిశుభ్రతకు నిదర్శనం

### స్వచ్ఛతా హి సేవలో ప్రజల భాగస్వామ్యమే ప్రధానం

### విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి




విశాఖపట్నం, సెప్టెంబర్ 18 మనం న్యూస్: స్వచ్ఛతా స్వభావం, స్వచ్ఛతా సంస్కారం పరిశుభ్రతకు నిదర్శనమని, స్వచ్ఛతా హి సేవ లో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, నివాసిత సంక్షేమ సంఘాలు భాగస్వామ్యం కావాలని విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆర్.కె.బీచ్ సమీపంలో స్వచ్ఛ భారత్ మిషన్ ఆదేశాల మేరకు జివిఎంసి, ఎ.పి.టూరిజం సంయుక్తంగా నిర్వహించిన "స్వచ్ఛతా హి సేవ 2024" కార్యక్రమములో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, జివిఎంసి కమీషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ లతో కలసి ఆమె ముఖ్య అతిదిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, "స్వచ్ఛతా హి సేవ సేల్ఫీ బూత్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మాట్లాడుతూ విజయవాడ వరద ముంపు ప్రాంతాలలో పారిశుధ్య, పరిశుభ్రతా పనులను నిరంతరంగా నిర్వహించిన జివిఎంసి పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజల సహ కారం, పారిశుధ్య కార్మికుల సేవలతోనే విశాఖ నగరం దేశంలోనే నాల్గవ పరిశుభ్ర నగర స్థాయిని దక్కించుకుందన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ ఆదేశాల మేరకు "స్వచ్ఛత హి సేవ 2024" కార్యక్రమాలు అక్టోబర్ 2వ తేది వరకు నగరంలో జివిఎంసి నిర్వహిస్తుందని, అక్టోబర్ 2వ తేదిన గాంధీ జయంతిని

..మిగతా 2లో







## ఏసీబీ వలలో చిక్కిన అవినీతి చేప

**జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏసీబీ దాడులు**

**ఓపెన్ స్కూల్ అనుమతులుకు 30 వేలు డిమాండ్..**

**రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబికి దొరికిపోయిన ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్**

అనకాపల్లి, సెప్టెంబర్ 18 మనం బ్యూరో: ఏసీబీ వలలో మరో అవినీతి చేప చిక్కింది. అనకాపల్లి జిల్లా విద్యాశాఖ కార్యాలయం లో జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పని చేస్తున్న ఒలేసి కుమార్ 30 వేలు లంచం తీసుకుతుండ గా ఏసీబీ అధికారులు దాడులు చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వివరాలు లోకి వెళితే యలమంచిలి లో ప్రైవేట్ కాలేజీ నిర్వహిస్తున్న యజమాని గత నెలలో ఎలిజిబిలిటీ కొరకు దరఖాస్తు చేసుకొనగా గుంటూరు కార్యాలయంలో

..మిగతా 2లో

## తమవంతు వరద సహాయంగా గీతం



2



# తమవంతు వరద సహాయంగా గీతం

## ముఖ్యమంత్రి సహాయనిధి కి గీతం రూ.కోటి విరాళం

మధురవాడ సెప్టెంబరు 19మనం న్యూస్....రాష్ట్రంలో సంభవించిన వరదల కారణంగా సర్వం కోల్పోయిన ప్రజలను ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి గీతం విద్యాసంస్థల తరపున కోటి యూపాయల విరాళాన్ని బుధవారం నాడు గీతం అధ్యక్షుడు , విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్.శ్రీభరత్ అందజేశారు. విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలసి ఎమ్.శ్రభరత్ విరాళాన్ని చెక్కు రూపంలో అందించారు. గీతం ఉద్యోగుల ఒకరోజు వేతనాన్ని ఈ విధంగా అందించారు. విజయవాడ వరద బాధితులకు 50 వేల ఆహార ప్యాకెట్లను సహితం గత నెలలో గీతం ద్వారా అందజేశారు. కాగా గీతం విద్యా సంస్థల ఉద్యోగస్తుల ధాతృత్వాన్ని ముఖ్యమంత్రి కొనియాడారు. కాగా మరో కోటిరూపాయల మ్నొత్తాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించనున్నట్లు ఎమ్.శ్రీభరత్ పేర్కొన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఐ.ఎ.ఎస్.అధికారి, గీతం చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.ఆర్. మీనా పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో చిక్కిన అవినీతి చేప

మొదటి పేజీ తరువాయి...

అనుమతులు కొరకు ప్రోసెస్ చేయడానికి 30 వేలు డిమాండ్ చేయడం తో లంచం ఇవ్వడానికి ఇష్టపడని కాలేజీ యజమాని నిన్న ఏసీబీ అధికారులను అశ్రాయించారు. దీనితో బుధవారం మధ్యాహ్నం పథకం ప్రకారం ఏసీబీ అధికారులు జిల్లా విద్యాశాఖ కార్యాలయం వద్ద మాటు వేసి జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పని చేస్తున్న ఒలేసి కుమార్ 30 వేలు లంచం తీసుకుతుండ గా ఏసీబీ అధికారులు దాడులు చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అతని వద్ద నుండి నగదు, డాక్యుమెంట్ లు స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ నాగేశ్వరరావు తెలిపారు. ముద్దాయి ని ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకుని సాయంత్రం వరకు జిల్లా విద్యాశాఖ కార్యాలయం లో సోదాలు నిర్వహించారు.

## స్వచ్ఛతా స్వభావం, స్వచ్ఛతా సంస్కారం

# పరిశుభ్రతకు నిదర్శనం

మొదటి పేజీ తరువాయి...

పురస్కారించుకొని "స్వచ్ఛతా దివాస్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. విశాఖ నగర పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ స్వచ్ఛంద సంస్థలు, ఎన్.జి.ఒ.లు, నివాసిత సంక్షేమ సంఘాలు భాగస్వామ్యం కావాలని, స్వచ్ఛతా స్వభావం, స్వచ్ఛతా సంస్కారం పరిశుభ్రతకు నిదర్శనమని అందరూ భావించాలని, ప్రజా అవగాహన కొరకు కళాజాత, వాక్ థాన్, సైకిల్ థాన్ తదితర కార్యక్రమాలు జివిఎంసి



చేపడుతుందన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి పలకాలని, నైట్ ఫుడ్ కోర్ట్ ల వద్ద, బహిరంగ ప్రదేశాలు రోడ్లపై, కాలువలలో, ఫుట్పాత్ లపై వ్యర్థాలను పడవేయకుండా పరిశుభ్రతను ప్రజలు అందరూ పాటించినట్లయితే విశాఖ నగరం దేశంలోనే ఆకర్షిత నగరంగా, పరిశుభ్ర నగరంగా ప్రథమ స్థానాన్ని దక్కించుకుంటుందని అందుకు ప్రజలు అందరూ భాగస్వామ్యమై సహకరించాలని కోరారు.

### "స్వచ్ఛత హి సేవ 2024" కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలి - జిల్లా కలెక్టర్

అనంతరం విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రతి రోజూ, ప్రతి గంటా పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలన్నారు. పరిశుభ్రత ప్రతి మనిషికి ఒక అలవాటుగా కావాలన్నారు. ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు బహిరంగ ప్రదేశాలలో పడవేయకుండా జాగ్రత్తలు వహించినట్లయితే ఎటువంటి వరదలు సంభవించినా నగరానికి నష్టం వాటిల్లదని, సముద్రం కలుషితం కాకుండా మత్స్య సంపదను పెంపొందించుకోగలమన్నారు. విశాఖ నగరం దేశంలోనే పరిశుభ్ర నగర ఖ్యాతిని పొందిందని, ప్రథమ స్థానమే లక్ష్యంగా జివిఎంసి యంత్రాంగం కృషి చేస్తుందని, అందుకు ప్రజలందరూ "స్వచ్ఛత హి సేవ 2024" కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించడం ద్వారా విశాఖ నగరం విహార యాత్రికులను, తీర్థ యాత్రికులను ఆకట్టుకుంటుదన్నారు.

### నగరంలో స్వచ్ఛతా కీ భాగీదారీ, సంపూర్ణ స్వచ్ఛత, సఫాయిమిత్ర సురక్షా శిబిరం కార్యక్రమాలు నిర్వహణ -జివిఎంసి కమీషనర్

అనంతరం జివిఎంసి కమీషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ విశాఖ నగర ప్రజల సహకారంతో, జివిఎంసి యంత్రాంగ కృషితో స్వచ్ఛ సర్వేక్షన్ లో విశాఖ నగరం ప్రతి ఏటా అద్భుతాలను సృష్టిస్తోందన్నారు. నగరంలో 83 ప్రాంతాలు అపరిశుభ్రంగా వున్నాయని, వాటిని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు "స్వచ్ఛత హి సేవ 2024" కార్యక్రమాన్ని ఒక సంజీవినిలా స్వచ్ఛ భారత్ మిషన్ రూపొందించిందన్నారు. స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత నేపథ్యంగా స్వచ్ఛతా కీ భాగీదారీ, సంపూర్ణ స్వచ్ఛత, సఫాయిమిత్ర సురక్షా శిబిరం అనే మూడు ప్రధాన అంశాలతో విశాఖ నగరంలో పరిశుభ్రత చర్యల దిశగా ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అవగాహన సదస్సులు, ర్యాలీలు, మార్ థాన్ లు, పోటీలు, ఎంపిక చేసిన పబ్లిక్ ప్రదేశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం, సోషల్ మీడియా ద్వారా ప్రజలను భాగస్వామ్యం చేసేలా అవగాహన కల్పించడం, పరిశుభ్రత డ్రైవ్ లు నిర్వహించడం, మురుగు మరియు బ్లాక్ స్పాట్ లను తొలగింపుపై దృష్టి సారించడం, ప్రధానంగా మార్కెట్లు, పాఠశాలలు, పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ హబ్ లు, పర్యాటక ప్రదేశాలు, వాటర్ బాడీస్, శుభ్రత పై దృష్టి సారించడం, శానిటేషన్ ఉద్యోగులకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించడం, భద్రతా వస్త్రాల పంపిణీ, సామాజిక సంక్షేమ లింకేజులు అందించేందుకు శిభిరాలను జివిఎంసి ఏర్పాటు చేస్తుందన్నారు. "స్వచ్ఛత హి సేవ 2024" కార్యక్రమాలు అక్టోబర్ 2వ తేదీ వరకు నగరంలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ జివిఎంసి నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగా స్వచ్ఛతా శిబిరాన్ని అన్ని ఆసుపత్రుల సహాయంతో నగరంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్-2024లో విశాఖ నగరాన్ని ప్రథమ స్థానం ధ్యేయంగా జివిఎంసి యంత్రాంగం కృషి చేస్తుందని, అందుకు ప్రజలు భాగస్వామ్యంతో విశాఖ నగర అభివృద్ధికి సహకరించాలని కమీషనర్ విజ్ఞప్తి చేసారు.

అనంతరం అదనపు కమీషనర్ డి.వి. రమణ మూర్తి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ ఆదేశాల మేరకు "స్వచ్ఛత హి సేవ 2024" కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నగరం లో ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించడం జరుగుతుందని, అక్టోబర్ 2వ తేదిన గాంధీ జయంతి ని పురస్కరించుకొని స్వచ్ఛత దివాస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రత్యేక ప్రతిభ కనబరచిన పారిశుధ్య కార్మికులకు సత్కరించడం జరుగుతుందని వారు తెలిపారు.

అనంతరం విజయవాడలో వరద ముంపు ప్రాంతాలలో జివిఎంసి పారిశుధ్య కార్మికులు చేసిన సహాయక చర్యలకు అభినందిస్తూ వారికి రెండు జతల వస్త్రాలను అందిస్తూ, సఫాయి మిత్ర వర్కర్లను మేయర్, కలెక్టర్, కమీషనర్ సత్కరించారు. అనంతరం "స్వచ్ఛత హి సేవ 2024" పోస్టర్ ను విడుదల చేసి, స్వచ్ఛ భారత్ మిషన్ ప్రతిజ్ఞను అందరితో కలసి చేసి బీచ్ లో వ్యర్థాలను వెలికి తీసి అందరికి స్పూర్తిని కలిగించారు.

కార్యక్రమంలో పాల్గొన్న బ్యాంకు అఫ్ ఇండియా ప్రతినిధులు 7 లక్షల రూపాయల చెక్కును జివిఎంసి వ్యర్థాల తరలింపు వాహనాల కొనుగోలు నిమిత్తం మేయర్ కు అందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఒ సత్యనారాయణ, ఎ.పి.టురిజం అధికారి జ్ఞాన వేణి, కార్పొరేటర్లు పి.వి.సురేష్, బిపిన్ జైన్, గాడు చిన్ని కుమారి లక్ష్మి, జివిఎంసి జోనల్ కమీషనర్ లు, పి.డి.-యుసిడి ఎం.వి.డి.ఫణిరాం, పర్యవేక్షక ఇంజనీర్లు, సహాయ వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# యార్లగడ్డను కలసిన అక్కినేని నాగార్జున



విశాఖపట్నం సెప్టెంబరు 19మనం న్యూస్....అక్కినేని నాగార్జున ఈరోజు సాయంత్రం పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మర్యాద పూర్వకంగా ఆయననివాసం లో కలిశారు. సినిమా షూటింగ్ కోసం విశాఖపట్నం వచ్చిన సందర్భంగా యార్లగడ్డ ను కలిశారు, అక్కినేని నాగార్జున మాట్లాడుతూ గుడివాడ లో నాన్న అక్కినేని నాగేశ్వరావు కట్టించిన కాలేజీ లో చదివి ఉన్నతస్థాయికి చేరిన వైల్ప్, మాకుటుంబానికి ఎంతో సహాయం చెయ్యటం, మా కుటుంబ సభ్యులలో ఒకరిగా ఉండటం వలన అయనపై అభిమానం తో కలవటానికి వచ్చానని చెప్పారు. అక్కినేని నాగార్జున ను కలసిన వారిలో పద్మశ్రీ కూటికుప్పల సూర్యారావు, ఆచార్య బాలమోహనదాసు, పైడా కృష్ణప్రసాద్, నాగార్జున యూనివార్సిటీ మాజీ ఉపకులపతి ముత్యాల నాయుడు తదితరులు ఉన్నారు.

# జిల్లాలోని లేఅవుట్లను పరిశీలించిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండీ రాజాబాబు



మధురవాడ సెప్టెంబరు 19మనం న్యూస్.....రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండీ రాజాబాబు జిల్లాలోని ఇళ్ల స్థలాల లేఅవుట్లను పరిశీలించారు. బుధవారం జిల్లాకు విచ్చేసిన ఆయన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో చేపడుతున్న ఇళ్ల నిర్మాణాల లేఅవుట్లను సందర్శించారు. అక్కడ పరిస్థితులను గమనించారు. జిల్లా అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. పర్యటనలో భాగంగా తంగుడుబిల్లి, గిడిజాల, జగన్నాథపురం, ముదపాక, గొల్లలపాలెం పరిధిలోని లేఅవుట్లను తనిఖీ చేసి అక్కడ నిర్మాణ పరిస్థితులను గమనించారు. జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ డి. అఖిల దగ్గరుండి అన్ని లేఅవుట్లను చూపించారు. వాటి స్థితిగతులను ఎండీకి వివరించారు. ఇప్పటి వరకు జరిగిన నిర్మాణాలు, జియో ట్యాగింగ్, లబ్ధిదారుల వివరాలను తెలిపారు. ఇటీవల జిల్లాలో జరిగిన సమావేశాలు, తీసుకున్న నిర్ణయాల గురించి వెల్లడించారు.పర్యటనలో ఆయన వెంట జిల్లా గృహ నిర్మాణ శాఖ ఈఈ సత్యనారాయణ, డీఈలు, ఏఈలు తదితరులు ఉన్నారు.

# మన్యం ధీరుడు సినిమాను ఆదరించాలి

**రంగశాయి మీడియా అధినేత బాదంగీర్ సాయి**



విశాఖపట్నం సెప్టెంబర్ 18 మనం న్యూస్: విశాఖపట్నం చిన్న సినిమాలకు హబ్ గా మారుతుంది అని రంగ సాయి మీడియా అధినేత బాదం గీర్ సాయి పేర్కొన్నారు. సినీ పరిశ్రమ విశాఖకు వస్తుందని ఆ దిశగా తాము ప్రయత్నం చేస్తామని ఆయన చెప్పారు.

మన్యం ధీరుడు సినిమా ట్రైలర్ ను ఇటీవలే విడుదల చేశామన్నారు. దాబాగార్డెన్స్ వీ జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్రైలర్ అద్భుతంగా ఉంది అన్నారు. వైజాగ్ చిన్న సినిమాలకు హబ్ గా మారబోతుందన్నారు. 1983 లో ప్రతిజ్ఞ సినిమా డిస్ట్రిబ్యూటర్ గా ప్రయాణం ప్రారంభించాం అన్నారు. సినిమా పరిశ్రమ విశాఖ రావడానికి కృషి చేస్తానన్నారు. సినిమా నిర్మాణం తో పాటు అల్లూరి సీతారామరాజు పాత్ర ధరించి, సినిమా తీయడం సాహసమే అన్నారు. ఖచ్చితంగా ఈ సినిమా ని అందరూ ఆదరించాలన్నారు. మరిన్ని మంచి సినిమాలు సత్యనారాయణ నిర్దేశకత్వం లో రావాలని ఆశించారు. గత 38 ఏళ్లుగా కళా సేవ చేస్తున్నాం అన్నారు. చిరుత ఉత్తరాంధ్ర జిల్లాల్లో సినిమా విడుదల చేశాను అని గుర్తు చేశారు. ఈనెల 20 న సినిమా విడుదల అవుతుందన్నారు. విశాఖ వేంకటేశ్వర థియేటర్ లో ఈ సినిమా ప్రదర్శిస్తాము అన్నారు. ఈ తరం యువత ఈ సినిమా చూడాలి అని కోరారు.

నిర్మాత, అల్లూరి సీతారామరాజు పాత్ర ధారి ఆర్. వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, తాను ఇష్టపడి ఈ సినిమా తీసానన్నారు. ఇందులో రెండు పాటలు కూడా తాను పాడానన్నారు. విశాఖ నటులు జబర్దస్త్ అప్పారావు పాటు స్థానిక కళాకారులు ఇందులో నటించారు అన్నారు. సూపర్ స్టార్ కృష్ణ 50 ఏళ్ల క్రితం తీసిన అల్లూరి సీతారామరాజు సినిమా చూడని ఈ తరం కోసం మళ్ళీ తీశాం అన్నారు. సంగీత పవన్ అందించారు.

కఠిన అరణ్యం తదితర లోకేసన్స్ లోనూ, గిరిజన తాండాలతో సినిమా అవసరం రీత్యా సహజ లోకేషన్లు లో తీసినట్లుగా చెప్పారు. హీరో కృష్ణ సినిమా తీసిన 50 ఏళ్ల తరువాత టెక్నాలజీ తో పాటు సహజత్వం కు ప్రాధాన్యత ఇచ్చి

చాల ముఖ్య ప్రాంతాలలో షూటింగ్ చేశానన్నారు.

అందరూ సినిమా చూసి ఆదరించి సినిమా ప్రయత్నానికి ప్రోత్సాహం ఇద్దాం అని కోరారు. కాంద్రేగుల ఆదినారాయణ డిస్ట్రిబ్యూటర్ గా ఈ సినిమాని 50 ప్రదర్శనలు జరిగేలా విజయం ఇవ్వాలన్నారు.

డిస్ట్రిబ్యూటర్ కాంద్రేగుల ఆదినారాయణ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో సినిమా తీయడం కష్టం అన్నారు. ఈ తరానికి అల్లూరి కథను అద్భుతంగా తీసి ఆర్ వి వి అందించారన్నారు. ఈ చిన్న సినిమాను అదరించి అందరూ విజయవంతం చేయాలన్నారు.

ఆర్ వివి తీసిన ఈ సినిమా వ్యాపారంగా కాకుండా అల్లూరి కథతో ప్రజా చైతన్యం తెచ్చేలా ఉందని అన్నారు. అల్లూరి కథతో పాటు స్ఫూర్తి దాయక అంశాలు సినిమాలో చాలా ఉన్నాయన్నారు. మీడియాకు కూడా ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లుగా నిర్మాత, అల్లూరి సీతారామరాజు పాత్రధారి, గాయకుడు, స్టన్స్, ఆహార్య రూపకల్పన, లోకేషన్స్, దృష్యీకరణ లోనూ ముఖ్య భూమిక వహించిన ఆర్. వి.వి. సత్యనారాయణ ప్రకటించారు. మీడియా సమావేశంలో ఎన్ ఎన్ ఆర్, బీ.ఎస్.చంద్ర శేఖర్, తెలుగు శక్తి అధ్యక్షుడు బీ వీ రామ్, దర్శకుడు డెక్కల నరేష్, ఆర్ వీ వి సత్యనారాయణ, వినీత్ ఆర్య పాల్గొన్నారు.



# ఓప్రపంచ శాంతి దినం గోడ పత్రిక ఆవిష్కరణ

విశాఖపట్నం సెప్టెంబర్ 18 మనం న్యూస్: ఐక్యరాజ్య సమితి ప్రతిట ఏడాది. సెప్టెంబర్ 21న ప్రపంచ శాంతి దినం సభ్య దేశాలు దేశాలు జరుపుకోవడాని సంబంధించిన గోడ పత్రికను బుధవారం ఎం వి.పి కాలనీ ఎస్ వి వి .పి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జగదేశ్వర రావు ఆవిష్కరించారు ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడమ్ ఐ ఏ ఆర్ ఎఫ్ చైర్మన్ నరవ ప్రకాశ రావు ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ఛాంబర్ లో ఆవిష్క రించారు

నరవ ప్రకాశ రావు మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి ప్రతి ఏడాది సెపెంబర్ 21న అంతర్జాతీయ శాంతి దినం జరుపు తుంటారని ఈ.సందర్భాన్ని పురస్క రించుకొని ఈ నెల 22.న ఆదివారం ఉదయం పది గంటలకు ఫౌండేషన్ ఫర్ పీస్ అండ్ హార్మోనీ సంస్థ ఆధ్వర్యం లో డాక్టర్ ఎల్ బి.కాలేజీ ప్రాంగణం లో గల గాంధీ.సెంటర్ హాలు లో శాంతి .అభివృద్ధి అంశం పై సదస్సు నిర్వహిస్తున్నారు .ఈ.సదస్సు.ను.గాంధీ సెంటర్ అధ్యక్షులు మరియు నాగార్జున యూనివర్సిటీ.పూర్వ వైస్ ఛాన్సిలర్ ఆచార్య వి.బాల.మోహన్ దాస్ ముఖ్య అతిధి గా పాల్గొని సదస్సు.ను.ప్రారంభి.స్తారు. మరియు అన్ని మతాల ప్రతినిధులు పాల్గొని.శాంతి ప్రతిజ్ఞ చెస్తారు శాంతి కాముఖులు పాల్గొన వినతి వివరాలకు నరవ ప్రకాశ రావు 9032477463.సెల్ సప్రదించ వినతి ఈ గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం లో డాక్టర్ జి.బాబ్జి..బి.రమాదేవి...ధన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# నందనవనంలో అన్న సమారాధన ప్రారంభించిన నాగ జగదీష్

అనకాపల్లి, సెప్టెంబర్ 18 ( మనం ప్రతినిధి): నూకాంబిక నగర్ నందనవనంలో శుభకర వినాయక నవరాత్రి మహోత్సవాల సందర్భంగా తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి నందనవనం అధ్యక్షులు బొడ్డేడ మురళి వారి బృందం బుధవారం భారీ అన్న సమారాధన కార్యక్రమానికి మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొని స్వామివారికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి తీర్థ ప్రసాదాల స్వీకరించిన అనంతరం కమిటీ వారు నాగ జగదీష్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంద్రేగుల జనార్ధన్ కోట్ని రామకృష్ణ కాంద్రేగుల సత్యనారాయణ స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని నాగ జగదీష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలమరశెట్టి వెంకట్, కర్రీ పూర్ణచంద్రరావు, కొయిలాడ వినయ్ కుమార్, విల్లూరి రాఘవ గణేష్, కాంద్రేగుల భాస్కరరావు, బొడ్డేడ కాశీ, కర్రీ గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో టెక్ విసెన్ సంస్థ ద్వారా రిక్రూట్ మెంట్

**రిక్రూట్ మెంట్ ఎంట్రప్రేన్యూర్ సంస్థ వ్యవస్థాపకుడు జేమ్స్ కాన్ సీ బీ ఈ**



విశాఖపట్నం సెప్టెంబర్ 18 మనం న్యూస్: విశాఖలో టెక్ విసెన్ సంస్థ ద్వారా రిక్రూట్ మెంట్ జరుగుతుంది అని రిక్రూట్ మెంట్ ఎంట్రప్రేన్యూర్ సంస్థ వ్యవస్థాపకుడు జేమ్స్ కాన్ సీ బీ ఈ వెల్లడించారు. ఆయన బుధ వారం హెూటల్ నోవాటేల్ లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. భారత దేశంలో 50 మంది ఔత్సాహికులు, కంపెనీలు తమ సంస్థలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి అని గుర్తు చేశారు. సంస్థకు 1.6 మిలియన్ డాలర్ల టర్నోవర్ వుందన్నారు. కంపెనీల స్థాపనకు ముందు మార్కెట్, ప్రజలు సంస్కతి అధ్యయనం చేసిన తరువాతనే బిజినెస్ ప్రారంభించాలి అని ఆయన సూచించారు. భారత్ ప్రపంచం లోనే అతి వేగంగా అభివృద్ధి చెందదుతున్న ఆర్ధిక వ్యవస్థ అన్నారు. ఇక్కడి కంపెనీలు 5 బిలియన్ డాలర్ల బిజినస్ టర్నోవర్ ఏటా జరుగుతుంది. భారత్ లో వ్యాపార అవకాశాలు విస్తృతంగా వున్నాయి అన్నారు. తమ సంస్థ అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, పోర్చుగల్, సౌదీ అరేబియా వంటి దేశాల్లో కార్యకలాపాలు సాగిస్తున్నం అన్నారు.

విశాఖలో సంస్థ పార్టనర్, టెక్ విశన్ సంస్థ అధినేత రాజీవ్ సెంట మాట్లాడుతూ, విశాఖ లో విస్తృత అవకాశాలు వున్నాయి అన్నారు. రిక్రూట్ మెంట్ ఏంట్రా ప్రెన్యూర్ సంస్థ తో టెక్ విషన్ సంస్థ పార్టనర్ గా వ్యవహరిస్తున్నదాని గుర్తు చేశారు. కొత్త సంస్థలకు శిక్షణ, హెచ్వార్ , లీగల్ అంశాల్లో మద్దతు ఇస్తాం. డిల్లి లో గల కంపనీ టి సి క్యు అధినేత ఆశిస్ ఝున్ జన్వాల మాట్లాడుతూ, సంస్థలు ఏర్పాటుకి అనుభవం ఎంతో అవసరం అని స్పష్టం చేశారు.

జోషువా జెన్ రాజ్ మాట్లాడుతూ, టెక్ విసన్ గైడెన్స్ తో కంపెనీలు నిర్వహిస్తున్నాం అన్నారు. యువ ఔత్సాహికులకు స్వాగతం పలుకుతున్నము అన్నారు. మీడియా సమావేశంలో టెక్ విశాన్ సంస్థ ప్రతినిధి రంజిత్ దోషి తదితరులు పాల్గొన్నారు.

# రెల్లివీధి సమస్యల పరిష్కారానికి కృషి

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు**

భీమునిపట్నం, సెప్టెంబర్ 18, మనం న్యూస్: భీమిలి జోన్ 3వ వార్డు రెల్లివీధిలో స్థానిక ప్రజలకు ఇబ్బందిగా ఉండే సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలుగుదేశం 3వ వార్డు అధ్యక్షులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. బుధవారం ఆయన రెల్లివీధిలో పర్యటించారు. రెల్లివీధి స్కూల్ ఆవరణలో పిల్లల ఆట వస్తువులు పాడై ఉండటాన్ని, పైలట్ వాటర్ స్కీమ్ పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉండటాన్ని,మంచినీటి కులాయిలు మారమ్మత్తు లకు గురి కావడం గమనించారు. సామాజిక మరుగుదొడ్లు ఉపయోగంలో లేవని స్థానికులు గంటా నూకరాజు దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ సమస్యలపై స్పందించిన గంటా భీమిలి జోనల్ కమీషనర్ దృష్టికి తీసుకొని వెళ్లి అన్ని సమస్యలను పరిష్కారం చేసేవిధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జలగడుగుల మురళి, తిరుపతిరావుతో పాటు స్థానికులు పాల్గొన్నారు.



# అక్రమ కట్టడాలను వెంటనే కూల్చాలని పాడేరు ఎస్డిసి ఉత్తర్వులు!

**ఉత్తర్వులను రెవిన్యూ శాఖ అధికారులు బేఖాతరు రెవెన్యూ శాఖ నిర్లక్ష్యం కారణంగానే ఫిఫ్త్ షెడ్యూల్లో ఏరియాలో అక్రమ కట్టడాలు**



పెదబయలు సెప్టెంబర్ 18మనం న్యూస్ :
రెవెన్యూ శాఖ నిర్లక్ష్యం కారణంగానే ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియాలో విచ్చలవిడిగా అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని అల్లూరి జిల్లా పెదబయలు మండలం సీత గుంట ఎంపీటీసీ కే బొంజుబాబు గిరిజన సంఘం మాజీ జిల్లా నాయకులు బోండా సన్నీ బాబు డిమాండ్

పెదబయలు మండలం కేంద్రంలో గల ఆర్ అండ్ బి రోడ్డు పక్కన గిరిజనేతరుడైన మొగల్పూరి రాధాకృష్ణ ప్రభుత్వ భూమిని ఆక్రమించి శాశ్వత గృహ నిర్మాణం చేపట్టడంతో పలుమార్లు తహసిల్దార్ కార్యాలయం ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇక్కడ సమస్య పరిష్కారం కానందున పాడేరు ఎస్ డి సి దగ్గర ఫిర్యాదు చేయడం జరిగిందని ఈ విషయమై ఆయన స్పందిస్తూ అనేకమార్లు విచారణ జరిపి ఆగస్టు రెండో తారీఖున ఫైనల్ జడ్జిమెంట్ ఇవ్వడం జరిగిందని అన్నారు. జడ్జిమెంట్ కాపీ వచ్చి రెండు నెలలు గడుస్తున్న స్థానిక తహసిల్దార్ చర్యలు చేపట్టకపోవడం విచారకరమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం నేత సన్నీ బాబు, కొండయ్య మాట్లాడుతూ.. రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే ఫిఫ్త్ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతలు రెచ్చిపోతున్నారని తక్షణమే వచ్చిన ఆర్డర్ కాపీ మేరకు అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని, లేని పక్షంన న్యాయస్థానానికి ఆశ్రయిస్తామని అన్నారు. గిరిజన ప్రాంతంలో చట్టాలు అమలులో ఉంటేనే ఇంత అక్రమ నిర్మాణాలు జరుగుతుందంటే రేపు చట్టాలు నిర్వీర్యం అయిపోతే గిరిజనుల పరిస్థితి ఏంటి అని వారు ప్రశ్నించారు. మొగలిపూరి రాధాకృష్ణ అక్రమ కట్టడాలను గత 3 సంవత్సరం లో పాడేరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు గిరిజన సంఘం నాయకులు ఫిర్యాదు చేయడంతో గత సంవత్సర కాలంలోనే పాడేరు కోర్టులో విచారణ జరిగింది, కానీ నేటికీ అధికారుల నిర్లక్ష్యం ద్వారానే అక్రమ కట్టడం కూల్చడం లేదని నాయకులు ఆవేదన వ్యక్తం పరచారు, ఈ కార్యక్రమంలో స్థానిక గిరిజన వర్తక సంఘం మండల అధ్యక్షులు, పి భాస్కర రావు కార్యదర్శి రాధాకృష్ణ జేఏసీ నాయకులు మర్రిచెట్టు పోతురాజు, మాజీ ఎంపీపీ కొండయ్య వైస్ సర్పంచ్ గంగాధరం కె నర్సింగ్ రావు రమేష్, ఆదివాసి కన్వీనర్ బొంజు బాబు పలు నాయకులు పాల్గొన్నారు.



## పర్యాటక అవార్డులకు దరఖాస్తుల స్వీకరణ

**ఈ నెల 22 లోగా అందజేయాలన్న కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

విశాఖపట్టణం, సెప్టెంబర్ 18 మనం న్యూస్ : ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 27న అవార్డులు అందజేసేందుకు వీలుగా 2023- 24 సంవత్సరానికి అర్హులైన పర్యాటక రంగాల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్న ట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మొత్తం 38 విభాగాల నుంచి 41 అవార్డులకు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తులను టూరిజం వెబ్సైట్ www.aptourism.gov.in నుంచి డౌన్లోడ్ చేసుకుని పూర్తి చేసిన తర్వాత ఎపి టూరిజం అథారిటీ, 5వ ఫ్లోర్, స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, ఆటోనగర్, విజయవాడ చిరునామాకు ఈ నెల 22లోగా అందజేయాలన్నారు. ఉత్తమ హెూటల్ (5 స్టార్, 4 స్టార్, 3 స్టార్), ఉత్తమ బడ్జెట్ హెూటల్, బెస్ట్ వే సైడ్ ఎమినిటీస్, ఉత్తమ హరిత హెూటల్, ఉత్తమ పర్యావరణ అనుకూల హెూటల్, ఉత్తమ థీమ్ ఆధారిత రిసార్ట్, హెూటల్లోని ఉత్తమ రెస్టారెంట్, ఉత్తమ థీమ్ రెస్టారెంట్, ఉత్తమ స్టాండ్-అలోన్ రెస్టారెంట్, ఉత్తమ చెఫ్, ఉత్తమ చెఫ్ (ఆంధ్రా వంటకాలు), ఉత్తమ స్టాండ్- ఒంటరి కన్వెన్షన్ సెంటర్, మై విభాగాల్లో దరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు.



## రేవళ్ళ పాలెంలో భారీ అన్నసంతర్పణ

మధురవాడ సెప్టెంబరు19 మనం న్యూస్....జివిఎంసి ఆరో వార్డు పరిధి రేవళ్ళ పాలెం గ్రామంలో విఘ్నేశ్వర సేవా సంఘం కమిటీ ఆధ్వర్యంలో వినాయకచవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం నాడు రేవళ్ళ పాలెం సమీపంలో విఘ్నేశ్వర సేవా సంఘం కమిటీ సభ్యులు,రేవళ్ళ పాలెం గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో భారీ అన్నసంతర్పణ కార్యక్రమం చేపట్టారు. దాదాపుగా 5000 మంది ప్రజలు అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు.అదే రోజు సాయంత్రం భారీ ఊరేగింపుతో కోలాటం తప్పుడు గుళ్ళు మందు గుండు సామాన్లతో నిమజ్జన ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు.

## ఆర్ట్ కళాకారుల ఆధ్వర్యంలో వైభవంగా "విశ్వకర్మ జయంతి"



అనకాపల్లి, సెప్టెంబర్ 18 (మనం ప్రతినిధి): విశ్వాన్ని మలిచిన సృష్టికర్తగా విశ్వకర్మను ఆరాధించే వృత్తి కార్మికులందరికీ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. చోడవరం ప్రేమ సమాజం మండపంలో మంగళవారం చిత్రకళ, ఫోరం ఫర్ బెటర్ చోడవరం సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విశ్వకర్మ జయంతిలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు నాయకులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం సూర్యనారాయణ చిత్రీకరించిన పెయింటింగ్ ను ఆసక్తిగా పరిశీలించి సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ జిల్లాలో ఉన్న అత్యుత్తమ నైపుణ్యాన్ని వెలికితీసే చర్యలు ప్రారంభిస్తామని అదేవిధంగా గొప్ప చిత్రాలకు గాను ఈ స్థానిక పరిసర ప్రాంతంలో ప్రభుత్వ స్థలంలో ఆర్ట్ గ్యాలరీ ఏర్పాటు కొరకు కచ్చితంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేశారు.అనంతరం ఆర్కు సంస్థ ప్రసాద్ గారు మరియు సూర్యనారాయణ గారు సీఎం రమేష్ చంద్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, టిడిపి నాయకులు మల్లు నాయుడు, ఈర్ల శ్రీరామ్ మూర్తి, స్థానిక కూటమినేతలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుపై పునఃసమీక్షించాలి

**నిరసన తెలిపిన మాల సంఘ ప్రతినిధులు**





కశింకోట సెప్టెంబర్ 18 మనం న్యూస్: మండలంలో బుధవారం ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును పునఃసమీక్షించాలని కోరుతూ 'వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి', 'ది వెల్ఫేర్ సొసైటీ ఆఫ్ పూలే-అంబేద్కర్' మరియు ఇతర సంఘాల ఆధ్వర్యంలో కశింకోట మండల అధ్యక్షుడు వంకర.రాజు నేతృత్వంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కశింకోట పోలీస్ స్టేషన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానకు పూలమాల వేసి అక్కడ నుంచి పాలకేంద్రం వద్ద గల పొట్టిశ్రీరాములు విగ్రహం వరకూ శాంతియుత ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం కశింకోట జంక్షన్ వద్ద మానవహారంగా ఏర్పడి వర్గీకరణకు వ్యతిరేకంగా నినదించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి సింహాద్రి.శ్రీనివాసరావు హాజరైనారు.ఈ సందర్భంగా హాజరైన అతిథి శ్రీనివాసరావు మాట్లాడుతూ నేడు వర్గీకరణ రాజ్యాంగబద్ధంగా జరగలేదని, ఇది ముమ్మాటికి రాజకీయ ప్రమేయంతో జరిగిందని అన్నారు.ఎస్.సి వర్గీకరణ జరిగితే కేవలం మాలలు మాత్రమే కాదు మిగతా 59 కులాలుగా ఉన్న దళిత వర్గాలు కూడా నష్టపోతాయని, క్రమేపీ దేశంలో రిజర్వేషన్లను పూర్తిగా తొలగించే భాగమే వర్గీకరణ అని అన్నారు. ఇప్పటికైనా ఎస్.సి లలో కోల్పోతున్న హక్కుల కోసం జిల్లా స్థాయిలో పోరాటం చేసే దిశగా నిర్ణయం తీసుకుంటున్నట్లు గ్రామ మండల స్థాయిలలో మాలలంతా ఐకమత్యంగా కలిసి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు వంకర.వెంకటరావు, బోని.గణేష్, దొమ్మేసి.సత్యారావ్, మైలపల్లి.పోతురాజు మరియు జిల్లా నాయకులు వేచలపు.ప్రకాష్, బూసి.కోటి, కొత్తపల్లి.శ్రీనివాసరావు మరియు ప్రోత్సాహకులు రాజాన.బుజ్జిబాబు, శివలంక.సత్యనారాయణ, ఆర్ మధు, కార్లి.సాయిసుందర్ మరియు ఎస్సీ ఎస్టీ జిల్లా మోనిటరింగ్ కమిటీసభ్యులు మరువాడ.ఈశ్వరరావు, ఎమ్.అప్పలరాజు మరియు దళితనాయకులు బోని.రాంబాబు, బీల.గణేష్, బరుకు.గంగరాజు, గొంది.ఆనంద్, చాపల.ఈశ్వరరావు, కారు.అప్పారావు, గొంది.అప్పారావు, సత్యాడ.కాళి, వంద్రని.శేషు, కొత్తాడ.విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# సఫాయిమిత్ర సురక్ష శిబిరంలో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు

**జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి.**



విశాఖపట్నం, సెప్టెంబర్ 18 మనం న్యూస్: స్వచ్ఛ భారత్ మిషన్ స్వచ్ఛత హి సేవ -20 24 కార్యక్రమాలలో భాగంగా సఫాయిమిత్ర సురక్షా శిబిరంలో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. బుధవారం జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ స్వచ్ఛత హి సేవా 2024లో భాగంగా జీవీఎంసీ జోన్ 4 నందు 34వ వార్డు పరిధిలోని కొబ్బరి తోట లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ తో కలసి సఫాయిమిత్ర సురక్షా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవా 2024 ప్రారంభోత్సవ వేడుకల్లో భాగంగా ఈరోజు సఫాయిమిత్రా సురక్ష శిబిరం ఏర్పాటు చేయడమైనదని, ఈ శిబిరంలో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడమైనదని ,ఈ కార్యక్రమం అక్టోబర్ 5వ తేదీ వరకు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి సఫాయిమిత్రా పారిశుద్ధ్య కార్మికులకు, ఉద్యోగులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించి వారి సంక్షేమానికి కృషి చేయడం జరుగుతోందన్నారు. అనంతరం ప్రధాన వైద్యాధికారి మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవా 2024లో భాగంగా సఫాయిమిత్రా పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యమే లక్ష్యంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వైద్యాధికారి డాక్టర్ కృష్ణంరాజు, ఎన్.యు.హెచ్.ఎమ్ కన్సల్టెంట్ శశిభూషణ్, శానిటరీ సూపర్ వైజర్లు, శానిటరీ ఇన్ స్పెక్టర్లు, సఫాయిమిత్రా పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి నగర్ లో ఘనంగా అన్నసంతర్పణ కార్యక్రమలు

**ముఖ్య అతిధిగా పాల్గొన్న గరే గురునాథ్**



మధురవాడ సెప్టెంబరు 19మనం న్యూస్ ....గణపతి ఉత్సవాల్లో భాగంగా జివిఎంసి ఆరో వార్డు పరిధి గాయత్రి నగర్ లో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్బంగా బుధవారం నాడు కమిటీ సభ్యులు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టిడిపి విశాఖ పార్లమెంటరి తెలుగు యువత ఉపాధ్యక్షులు, కె వి ఆర్ క్యాటరింగ్ అధినేత గరే గురునాథ్ పాల్గొని అయన చేతుల మీదుగా ప్రసాదాన్ని అందజేశారు.భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నసంతర్పణ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.ఈ కార్యక్రమం లో ఆరోవార్డు టిడిపి బిసి సెల్ అధ్యక్షులు రెడ్డి సత్యనారాయణ పిల్ల రమేష్ కొల్లిబాబ్జి , కొరగంజి సూరిబాబు,గూడెల శ్రీనివాస్, సంతోషి,రమణ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కూండ్రం, వెంకుపాలెం గ్రామాల్లో స్వచ్ఛత హే సేవ కార్యక్రమాలు

**పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమాలు, ప్రతిజ్ఞ లు**

అనకాపల్లి, సెప్టెంబర్ 18 (మనం ప్రతినిధి): మండలంలోని కూండ్రం, వెంకుపాలెం గ్రామాల్లో గ్రామాల్లో సర్పంచ్ లు నందవరపు లక్ష్మీ సూరిబాబు, రాపేటి నాగేశ్వరరావు లు అధ్యక్షతన, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసు, బి. శ్రీరాములు ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛత హే సేవ కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లు, కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామంలో పరిసరాలను తడి చెత్త, పొడి చెత్త వేరు చేస్తూ అంటురోగాలు నివారిస్తూ గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతి కుటుంబాన్ని పాలి భాగస్తులను చేస్తూ గ్రామ ఆరోగ్యం కై నడుం బిగించి దేశ ఆరోగ్య అభివృద్ధిలో ముందుకు సాగిపోవుటకు గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత పై శ్రద్ధ వహించాలని గ్రామంలో ప్రతి ఇల్లు, పరిసరాలు అన్ని శుభ్రంగా ఉంచాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అందరి చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ లు నందవరపు లక్ష్మీ సూరిబాబు, రాపేటి నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసు, బి. శ్రీరాములు పచ్చి కూర రాము, ఒలివిరెడ్డి మరిడి నాయుడు, సేనాపతి ఈశ్వరమ్మ, ఎస్. శ్రీను, ఎన్.రామప్పారావు గ్రామ పెద్దలు ప్రజలు సచివాలయం సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.




# చింతూరు మండలంలో బిఎస్ఎన్ఎల్ 4జి నెట్‌వర్క్ సేవలు ప్రారంభించండి



చింతూరు ,మనం న్యూస్ సెప్టెంబర్ 18: చింతూరు మండల కేంద్రంలో ప్రజలు బిఎస్ఎన్ఎల్ 4జి నెట్‌వర్క్ కోసం చాలాకాలంగా ఎదురు చూస్తున్నారు. 4 జి నెట్వర్క్ సంబంధించిన అన్ని పనులు 100 శాతం పూర్తి అయిన అధికారులు అలసత్వం వల్ల ప్రారంభానికి నోచుకోలేదు మారుతున్న కాలంలో ఇతర కంపెనీ నెట్వర్క్ లు 5జి స్పీడుతో ఇంటర్నెట్ సదుపాయాన్ని కల్పించగా బిఎస్ఎన్ఎల్ మాత్రం ఇంకా వెనుకబడి ఉంది ఇప్పుడైనా 4జి నెట్వర్క్ ని అందించి ప్రజలు మనసు గెలుచుకోవాలని ఈ ప్రాంతం ప్రజలుకోరుకుంటున్నారు.ప్రస్తుతం ఉన్న నెట్‌వర్క్ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడంతో ప్రజలు నిత్యకాల పనులను సరిగ్గా నిర్వహించుకోవడం కష్టంగా మారింది. ఇంటర్నెట్ వేగం తగ్గడంతో విద్య, వాణిజ్యం, అధికార పనులు నిలకడగా సాగడం లేదు. ఈ ప్రాంతీయ నాయకత్వం మరియు స్థానిక ప్రజలు %దీూచీూ% అధికారులను 4జి సేవలను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. 4జి సేవలు ప్రారంభమైతే ప్రజలకు ఉద్యోగ ,విద్యాఅవకాశాలు, ఆర్థిక కార్యకలాపాలు మెరుగవుతాయని, అంతేకాకా ప్రాంతీయ అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

ఈ ప్రాంతంలో 4జి సేవల వినియోగం పెరగడం ద్వారా విద్యార్థులకు ఆన్లైన్ విద్య సులభతరంఅవుతుంది. వ్యాపారాలు వేగవంతంగానడుస్తాయి.ప్రభుత్వ సర్వీసులు వేగంగా అందుబాటులోకి వస్తాయి. అధికారులు చింతూరు ప్రజల ఈ ఆకాంక్షను పరిగణలోకి తీసుకుని 4జి సేవలను త్వరగా ప్రారంభిస్తారని ఆశిద్దాం.

# పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్‌లో దాడి వీరునాయుడు కళాశాల విద్యార్థులు ప్రతిభ



అనకాపల్లి, సెప్టెంబర్ 18 (మనం ప్రతినిధి): అమలాపురంలో జరిగిన 11 వ ఆంధ్రప్రదేశ్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ అండ్ బ్రాంచ్ ప్రెస్ ఛాంపియన్షిప్ - 2024 లో దాడి వీరునాయుడు కళాశాల విద్యార్థులు 83 కేజీల విభాగంలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎస్ బాలాజీ చరణ్ బంగారు, వెండి, స్టేట్ స్ట్రాంగ్ మెన్ లో ద్వితీయ స్థానం, డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న జీ. నాగరాజు 59 కేజీల విభాగంలో స్టేట్ బంగారు పతకాన్ని గెలుపొందారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ వీరిని ప్రత్యేకంగా అభినందించారు. క్రీడల్లో ఆసక్తి ఉన్న విద్యార్థులను మా కళాశాలలో ప్రోత్సహించడం జరుగుతుందని వారిని వివిధ రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని అన్నారు. ఈ గెలుపొందిన విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

# భీమిలి ఎస్ఐగా నూకిల్లి గౌరి బాధ్యతలు స్వీకరణ



భీమునిపట్నం, సెప్టెంబర్ 18, మనం న్యూస్ : భీమిలి పోలీస్ స్టేషన్ లా అండ్ ఆర్డర్ ఎస్ఐ గా నూకిల్లి గౌరి బుధవారం భాద్యతలు స్వీకరించారు. ఎండాడ లోని మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న గౌరి ఇక్కడకు బదిలీ పై వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ పైడిరాజు ఇప్పటికే బదిలీ కాగా ఖాళీగా ఉన్న ఆయన స్థానం లో గౌరి బాధ్యతలు తీసుకున్నారు. అయితే ఇప్పటివరకు భీమిలి పోలీస్ స్టేషన్ లో మహిళా ఎస్ఐ పనిచేసిన దాఖలాలు లేవు. మొట్టమొదటి మహిళా ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన ఘనత ఎస్ఐ గౌరి కి దక్కుతుంది. ఈ సందర్భంగా ఎస్ఐ గౌరి మాట్లాడుతూ శాంతి భద్రతలు పరి రక్షణకు తన వంతు కృషి చేస్తానన్నారు. పోలీసు స్టేష న్లో నమోదైన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామి ఇచ్చారు.

# రేపు విద్యుత్ సరఫరాకి అంతరాయం

మధురవాడ సెప్టెంబరు 19మనం న్యూస్....జోన్ 3 ఎలక్ట్రికల్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు వై ఎస్ ఆర్ సబ్ స్టేషన్ కి చెందిన 11కేవి మొగదారమ్మా ఫీడర్, 11కె వి ధర్మాపూరి ఫీడర్ పై మరమ్మత్తుల పనులు చేపడుతున్నారు. శుక్రవారం ఉదయం 09:00 నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు ఏపీ హెచ్బి వుడా కాలనీ, మధురవాడ మెట్ట, కుషి షాపింగ్ మాల్ ఏరియా, రెవెన్యూ కాలనీ, మొగదరమ్మ బ్లాక్స్, ధర్మపురి కాలనీ, సుందర్ నగర్, పీర్లెస్ కాలనీ, తరక్ రామ నగర్ మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు పిఎం పాలెం సబ్ స్టేషన్ ఎలక్ట్రికల్ ఎఇ మండల అప్పలనాయుడు తెలిపారు.ఆ ప్రాంతాల ప్రజలందరు సహకరించాలాని కోరారు.

# బౌలువాడ వద్ద బ్రాండేక్స్ బస్సు యాక్సిడెంట్

**ఇద్దరి కి చేతులు విరిగాయి**
**50 మంది కి తీవ్ర గాయాలు**
**యాక్సిడెంట్ కు బస్సులు ఫిట్నెస్ లేకపోవడమే కారణం**
**బాధితులకు సిఐటియు పరామర్శ**



అనకాపల్లి, సెప్టెంబర్ 18 (మనం ప్రతినిధి): అచ్చుతాపురం బ్రాండిక్స్ సెజ్ లోని సీడ్స్ కంపెనీ బి షిఫ్ట్ కు చీడికాడ నుంచి వాస్తున్న బస్సు బుధవారం అనకాపల్లి వద్ద బౌలువాడ వద్ద యాక్సిడెంట్ గురై సుమారు 50 మంది వరకు గాయాలు పాలయ్యారు. వీరిలో కె. చిన్నారి, డి రామ లకు చేతులు విరిగాయి. మరో కార్మికుడికి చేతి వేళ్ళు విరిగాయి. వీరందరినీ అనకాపల్లిలోనే ఉషా ప్రైమ్, సత్యదేవ్, శ్రీరామ, శ్రీరామమూర్తి హాస్పిటల్లో చేర్చి చికిత్స అందించడం జరిగింది. బ్రాండిక్స్ ఉద్యోగులను తరలించడానికి వివిధ ప్రవేట్ ట్రావెల్స్ బస్సులను వినియోగిస్తున్న కంపెనీలు ఆ బస్సులు ఫిట్నెస్ ఏ విధంగా ఉందనేది, రెగ్యులర్ చెకప్ చేయకపోవటమే ఈ రోజు అనకాపల్లి వద్ద సీడ్స్ కంపెనీ బస్సు ప్రమాదానికి కారణంగా కనిపిస్తోంది.

స్టీరింగ్ పట్టి వేయటం,స్టీరింగ్ బేరింగ్లు పోవడంతో డ్రైవర్ చాకచక్యంతో భారీ ప్రమాదం తప్పిందని కార్మికులు అన్నారన్నారు. లేదంటే మరొక పెద్ద ప్రమాదానికి కారణమై ఉండేదని సిఐటియు నాయకులు విమర్శించారు. బ్రాండక్స్, వివిధ కంపెనీలకు నడుపుతున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సులకు ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించి, కండిషన్ లో ఉన్న బస్సులనే నడిపే విధంగా ఆర్టీఓ అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, కార్మికుల ప్రాణాలు కాపాడాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ ఆసుపత్రిలోని బాధితులను సిఐటియు జిల్లా కోశాధికారి వీవి శ్రీనివాసరావు పరామర్శించి బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## పిసినికాడ, వెంకుపాలెం గ్రామాల్లో విగ్నేశ్వర స్వామిలను దర్శించుకున్న దాడి రత్నాకర్




అనకాపల్లి, సెప్టెంబర్ 18 (మనం ప్రతినిధి): అనకాపల్లి మండలం వెంకుపాలెం, పిసినికాడ, గ్రామాల్లో పూడిమడక జంక్షన్ వద్ద, కర్రి వారి వీధిలో విగ్నేశ్వర పార్క్ సెంటర్ రోడ్డు వద్ద వినాయక నవరాత్రుల్లో భాగంగా ఏర్పాటు చేసిన మండపాలలో బుధవారం విగ్నేశ్వర స్వామి వారిని తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు దాడి రత్నాకర్ కి ఘనంగా స్వాగతం పలికి సాలువతో సత్కరించారు. అనంతరం కమిటీ వారు ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన ప్రారంభించి ప్రజలకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

# ఆధునిక బోధనా పద్ధతులపై అవగాహన కలిగి ఉండాలి

**ఉపవిద్యాశాఖాధికారి పి.అప్పారావు**

నక్కపల్లి సెప్టెంబర్ 18 మనం న్యూస్:-ఆధునిక బోధనాపద్ధతులపై ప్రతీ ఉపాధ్యాయుడు అవగాహన కలిగి మెరుగైన బోధన చేయాలని యలమంచిలి ఉపవిద్యాశాఖాధికారి పి.అప్పారావు అన్నారు.బుధవారం వేంపాడు,చినదొడ్డిగల్లు .హైస్కూలులో నిర్వహించిన సబ్జెక్టు స్కూల్ కాంప్లెక్స్ శిక్షణ తరగతులను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠ్యాంశనైపుణ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి బోధనోపకరణాలద్వారా ఆసక్తికరమైన బోధన చేయాలన్నారు.శిక్షణాతరగతులలో రిసోర్స్ పర్సన్ లు చెప్పిన అంశాలను తరగతిలో బోధనలో జోడించి నేర్చుకున్న అంశాలను దైనందిన జీవితాలకు అన్వయించుకునేలా ఉండాలన్నారు.ఇంటరాక్టీవ్ ప్యానల్ బోర్డులు ను బోధనకు తప్పనిసరిగా వినియోగించాలన్నారు. ఈ తరగతులను మండలవిద్యాశాఖాధికారులుకె. నరేష్ , వేమగిరి నూకరాజు ఆద్యంతం పర్యవేక్షించారు.



**డొక్కా డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజనం పరిశీలన**

వేంపాడు హైస్కూలులో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని డివైఈవో పి.అప్పారావు, మండలవిద్యాశాఖాధికారులు నరేష్, వి.నూకరాజు లు పరిశీలించారు.విద్యార్ధులతో కలిసి వారు భోజనం రుచి చూశారు.విద్యార్థుల ను పలు ప్రశ్నలు వేసి సంతృప్తి వ్యక్తం చేశారు.అన్ని పాఠశాలలలో మెనూప్రకారం రుచికరమైన భోజనం వండి వడ్డిచాలని వారు పేర్కొన్నారు.



## విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు పెంపొందాలి

**ఎంఈఓ శివరాణి**

భీమునిపట్నం, సెప్టెంబర్ 18, మనం న్యూస్: విద్యార్థులలో కనీస అభ్యసన స్థాయి లతో పాటు అభ్యసన సామర్థ్యాలు పెంపొందాలని ఎంఈఓ 1 శివ రాణి అన్నారు. గత రెండు రోజుల గా స్థానిక పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పాఠశాల సముదాయ సమావేశం లో ఎంఈఓ 1 ఎం. శివ రాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేతిరాత, వెనుకబడిన విద్యార్థులు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలియజేశారు. చక్కని బోధనాభ్యసన సామాగ్రినిపయోగించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని తెలియజేశారు. ఒకటవ, రెండవ తరగతి విద్యార్థుల తల్లులను పాఠశాలకు రప్పించి విద్యార్థులతో పాటు వారికి కూడా కృత్యాలను తెలియజేయాలని వివరించారు. పాఠశాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డైట్ అధ్యాపకుడు సారిపల్లి త్రినాధరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు నూతనంగా ఆలోచించి బోధన చేయాలన్నారు. పాఠ్యపుస్తకాలే ద్వారానే కాకుండా డిజిటల్ తరగతులు కూడా ఉపయోగించాలన్నారు. టీచ్ టూల్ అనేది ఉపాధ్యాయులకు ఎంతో విలువైన బోధనోపకరణం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ లు రెడ్డిపల్లి అప్పలరాజు, చప్పా అమర్నాథ్, పువ్వల శ్రీనివాస్, భీమునిపట్నం వివిధ పాఠశాలల అర్బన్, రూరల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డా.గాయత్రీదేవికి మధురకవనధుని బిరుదు ప్రదానం

నక్కపల్లి: సెప్టెంబరు 18( మనం న్యూస్):-ఈనెల 15,16 వ తేదీలలో శతాధిక శతక, ఉదాహరణలకావ్యాల ఆవిష్కరణ మహోత్సవం హైదరాబాద్ బైరామల్ గూడ అయ్యప్పస్వామి దేవాలయంలో అనంతచ్ఛందం సాహిత్య సమూహం వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.దీనిలో భాగంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు, ప్రముఖ కవయిత్రి, వేదమాత,ఉపమాక గ్రామ వాసి డా. గాయత్రీదేవి రచించిన శతకగాయత్రి అను గ్రంధము వేదమంత్రోచ్చారణల నడుమ ఘనంగా ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రెండువందలమంది శతకకవులు, కవయిత్రులు పాల్గొని డా.గాయత్రీదేవిని మధురకవన ధుని అనే బిరుదుతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు, ఉద్దండులు కంది శంకరయ్య, చింతా రామకృష్ణ, లతోపాటు సంస్కృతాంధ్ర శతావధాని ముత్యంపేట గౌరీశంకరశర్మ బంధకవి శ్రేష్ఠులు వైద్యం వేంకటేశ్వరాచార్యులు, ప్రముఖ శతావధాని చక్రాల లక్ష్మీకాంత రాజారావు, విశిష్ట అతిధులుగా పాల్గొని డా.గాయత్రీదేవి సాహిత్యరంగంలో చేస్తున్న సేవలను కొనియాడారు.రెండురోజులు నిర్వహించే సభలను అనంతచ్ఛందం సమూహం గురువర్యులు తోపెళ్ళ బాల సుబ్రహ్మణ్యంగారు సమర్ధవంతంగా నడిపించారు కార్యక్రమానికి హాజరయిన వారిలో ఎక్కువ మంది వీరి శిష్యులే కావడం విశేషం.ఉభయ రాష్ట్రాలనుండేకాక కెనడా, బెంగుళూరు, తదితర దేశ విదేశాల నుండి ఈ సభలకు హాజరు కావడం విశేషం. ఈ కార్యక్రమానికి అమెరికా,సియోటెల్ వాసులుశ్రీవేగరాజు శ్రీరామ్, మాధురిదంపతులు తమవదాన్యతతోసహకరించారు. .వ్యాఖ్యాత చి.భరతశర్మ 18 సంవత్సరాల వయస్సులోనే 64 అవధానాలు చేసి పేరు గడించారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీత డా.గాయత్రీదేవి మాట్లాడుతూ తమకు గర్భ, బంధ, చిత్ర కవిత్వాలను పరిచయం చేసిన గురువులు తోపెల్ల వారికి రుణపడి ఉంటానని గాయత్రీదేవి పేర్కొన్నారు.ఉపమాక ఖ్యాతిని ప్రపంచస్థాయికి తీసుకువెళ్ళిన గాయత్రీ దేవిని మంగళవారం ప్రత్యేకంగా గ్రామపెద్దలు, తమ శిష్యులు ఎందరో అభినందనలతో ముంచెత్తారు.



# మన్యం ధీరుడు సీతారామరాజు సినిమాకి తొలి ప్రేక్షకుడు టిఎస్సార్

**ప్రపంచవ్యాప్త విడుదలలో జయకేతనానికి సిద్ధం**
**విశాఖకు ఖ్యాతి తెచ్చే మేటి సినిమాగా నిలుస్తోంది**
**దీంతో చిన్న సినిమాల హబ్ గా విశాఖ స్థిరపడుతుంది**
**మన్యం ధీరుడు సినిమాను ఆదరించి దీవించండి**
**రంగసాయి మీడియా అధినేత బాదంగీర్ సాయి**




విశాఖపట్నం: విశాఖవాసి ఆర్వీ వి సత్య నారాయణ ప్రధాన పాత్ర అల్లూరి సీతారామరాజు గా నటించి నిర్మించిన మన్యం ధీరుడు సినిమా ప్రేక్షకునిగా ప్రఖ్యాత సినీ నిర్మాత, పూర్వ రాజ్య సభ సభ్యులు టి. సుబ్బరామిరెడ్డి తొలి ప్రేక్షకునిగ వీక్షించనున్నారని వక్తలు పేర్కొన్నారు. చిన్న సినిమాలకు హబ్ గా మారబోయే విశాఖ లో నిర్మితమై ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోయే మన్యం ధీరుడు స్వయంగా సుబ్బరామిరెడ్డి చూసి ఆశీస్సులు అందజేయనున్నారని అన్నారు. రంగసాయి మీడియా అధినేత బాదంగీర్ సాయి ఆధ్వర్యంలో విజె ఎఫ్ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాదంగీర్ సాయి, తెలుగు శక్తి అధినేత బి.వి. రామ్ పేర్కొన్నారు. సినీ పరిశ్రమ విశాఖకు వస్తుందని ఆ దిశగా తాము ప్రయత్నం చేస్తామని చెప్పారు.

మన్యం ధీరుడు సినిమా ట్రైలర్ ను ఇటీవలే విడుదల జరిగిందని ఈ చిత్రం ను రంగసాయి మీడియా పంపిణీ దారునిగా కూడా మారి వేంకటేశ్వర థియేటర్ లో ప్రదర్శిస్తున్నట్లుగా బాదం గీర్ సాయి వెల్లడించారు. దాబాగార్డెన్స్ వీ జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన్యం ధీరుడు సినిమా ట్రైలర్ అద్భుతంగా ఉంది అన్నారు. వైజాగ్ చిన్న సినిమాలకు హబ్ గా మారబోతుందన్నారు. 1982 లో ప్రతిజ్ఞ సినిమా డిస్ట్రిబ్యూటర్ గా ప్రయాణం ప్రారంభించానని సినిమా పరిశ్రమ విశాఖ రావడానికి కృషి చేస్తానన్నారు. సినిమా నిర్మాణం తో పాటు అల్లూరి సీతారామరాజు పాత్ర ధరించి ఆర్ వి వి సత్యనారాయణ చేసిన ప్రయత్నం ప్రశంసనీయం అన్నారు. ఖచ్చితంగా ఈ సినిమా ని అందరూ ఆదరించాలన్నారు. మరిన్ని మంచి సినిమాలు సత్యనారాయణ నిర్దేశకత్వం లో రావాలని ఆశించారు. గత 38 ఏళ్లుగా కళా సేవ చేస్తున్నానని చెప్పిన బాదంగీర్ సాయి చినుకు సినిమా ను ఉత్తరాంధ్ర జిల్లాల్లో సినిమాను విడుదల చేశాను అని గుర్తు చేసుకున్నారు. ఈనెల 20 న సినిమా విడుదల అవుతుందని, విశాఖ వేంకటేశ్వర థియేటర్ లో తాను ఈ సినిమా ప్రదర్శిస్తాను అని చెప్పారు. ఈ తరం యువత, పిల్లలు ఈ సినిమా చూడాలి అని కోరారు. నిర్మాత, అల్లూరి సీతారామరాజు పాత్ర ధారి ఆర్. వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, తాను ఇష్టపడి ఈ సినిమా తీసానన్నారు. ఇందులో రెండు పాటలు కూడా తాను పాడానన్నారు. విశాఖ నటులు జబర్దస్త్ అప్పారావు పాటు స్థానిక కళాకారులు ఇందులో నటించారు అని చెప్పారు. సూపర్ స్టార్ కృష్ణ 50 ఏళ్ల క్రితం తీసిన అల్లూరి సీతారామరాజు సినిమా చూడని ఈ తరం కోసం మళ్ళీ తీశాం అన్నారు. సంగీతంను పవన్ అందించారనీ,కఠిన అరణ్యం తదితర లోకేసన్స్ లోనూ, గిరిజన తాండాలతో సినిమా అవసరం రీత్యా సహజ లోకేషన్లు లో తీసినట్లుగా చెప్పారు. హీరో కృష్ణ సినిమా తీసిన 50 ఏళ్లు తరువాత టెక్నాలజీ తో పాటు సహజత్వం కు ప్రాధాన్యత ఇచ్చి చాల ముఖ్య ప్రాంతాలలో షూటింగ్ చేశానన్నారు.

అందరూ సినిమా చూసి ఆదరించి సినిమా ప్రయత్నానికి ప్రోత్సాహం ఇవ్వాలని ఆర్ వి వి సత్యనారాయణ కోరారు. పంపిణీదారుడు కాండ్రేగుల ఆదినారాయణ మాట్లాడుతూ డిస్ట్రిబ్యూటర్ గా తాను చాల సినిమాలు పంపిణీ చేసినా ఈ మన్యం ధీరుడు సినిమాని అందరూ ఆదరించి 50 ప్రదర్శనలు జరిగేలా విజయం ఇవ్వాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సినిమా తీయడం కష్ట సాధ్యం అయినా ఈ తరానికి అల్లూరి కథను అద్భుతంగా తీసి ఆర్ వి వి అందించారన్నారు. ఈ సినిమాను అదరించి అందరూ విజయవంతం చేయాలన్నారు. ఆర్ వివి తీసిన ఈ సినిమా వ్యాపారంగా కాకుండా అల్లూరి కథతో ప్రజా చైతన్యం తెచ్చేలా ఉందని అన్నారు. అల్లూరి కథతో పాటు స్ఫూర్తి దాయక అంశాలు సినిమాలో చాలా ఉన్నాయన్నారు. తెలుగు శక్తి అధ్యక్షుడు బీ వీ రామ్ మాట్లాడుతూ భారీ చిత్రాలను నిర్మించిన టీ సుబ్బరామి రెడ్డీ ఈ సినిమా చూసి ఆశీర్వదించేందుకు అంగీకరించడం గొప్ప విషయం అన్నారు. మిత్రుడు ఆర్ వి వి అల్లరిగా చేసిన సహజ సాహసాలు హిమాలయాల్లో తీసిన దేశభక్తి ప్రధాన పాట ప్రత్యేక ఆకర్షణ గా ఉంటాయన్నారు. దర్శకుడు డెక్కల నరేష్, వినీత్ ఆర్య, మోటారు సైకిల్ పై దేశ యాత్ర చేసి రికార్డు నెలకొల్పిన సీనియర్ జర్నలిస్టు ఎన్ ఎన్ ఆర్, లఘు చిత్ర నంది అవార్డు గ్రహీత, సీనియర్ జర్నలిస్టు , అక్షరసారది బి ఎస్ చంద్ర శేఖర్ తదితరులు సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

# నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి నా మానస పుత్రిక

**రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు**





అనకాపల్లి, సెప్టెంబర్ 18 మనం బ్యూరో: ఏరియా ఆసుపత్రి నా మానస పుత్రిక అని దీన్ని చెడగొట్టేందుకు ప్రయత్నం చేస్తే సహించేది లేదని రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. బుధవారం ఉదయం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో "హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ" సమావేశం జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ఆస్పత్రిలో రోగులకు సేవ చేయడం వైద్యులకు దేవుడిచ్చిన వరమని, దీనిని వైద్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి పూర్వ వైభవం తీసుకురావడం తన లక్ష్యమని పేర్కొన్నారు. తన హాయాంలో చేపట్టిన ప్రాజెక్టుల గురించి, లిఫ్ట్, మొబైల్ బ్లడ్ బ్యాంక్, ఆర్థోపెడిక్ ఎక్స్-రే, డయాలసిస్ యూనిట్ తదితర విషయాలపై చర్చించారు. ఈ ఆస్పత్రి నుంచి గర్భిణీ మహిళలను ప్రవేట్ ఆసుపత్రులకు రిఫర్ చేయకూడదని అన్నారు. 2018లో నెలకు 500 డెలివరీలు జరిగేవి, ఇప్పుడు ఎన్ని జరుగుతున్నాయని ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ నీలవేణిని ప్రశ్నించారు. కొత్తగా ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేసి మూడు నెలలైనా కమిటీ వేయకపోవడంపై ప్రశ్నించారు.మొబైల్ బ్లడ్ బ్యాంక్ ద్వారా ఎన్ని యూనిట్ల రక్తం సేకరించారో తెలియజేయాలని కోరారు. స్వల్ప సేవల నిర్వహణలో లోపాలపై శ్రద్ధ వహించాలని, ప్రైవేటు ఆంబులెన్స్ లకు ప్రత్యేక ధర నిర్ణయించాలని సూచించారు. ఆయుష్ హాస్పిటల్ పూర్తయి ఐదు సంవత్సరాలు అవుతున్న నిరుపయోగంగా ఎందుకు ఉంచారన్నారు. హాస్పటల్ శస్త్ర చికిత్స కు కావలసిన పరికరాలు మరియు మరొక ఆరో వాటర్ ప్లాంట్ హాస్పటల్ కు సమకూర్చుతానని ఈ సందర్భంగా స్పీకర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ, ఆస్పత్రికి కొత్త అంబులెన్స్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా స్నేక్ బైట్ కేసును ప్రైవేటు ఆస్పత్రికి ఎందుకు పంపారో విచారించి తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీవో జయరాం, డీసీహెచ్ ఎస్ శ్రీనివాసరావు, ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ నీలవేణి, వివిధ విభాగాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

# దుర్గాభవానీ అర్ధ మండల దీక్షలు ప్రారంభం



నక్కపల్లి, సెప్టెంబరు 18:మనం న్యూస్:-క్రోధి నామ సంవత్సరం శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నక్కపల్లి మండలంలోని అనేక గ్రామాలకు చెందిన భక్తులు దుర్గా భవానీ అర్ధమండల దీక్షలు చేపట్టారు. నక్కపల్లి మండలం గొడిచెర్ల, ఉపమాక శివాలయాల్లో అర్చకులు దీక్షాపరుల గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం గురుభవానీలు దవరసింగి రాంబాబు, అప్పారావు, అల్లుశ్రీను సమక్షంలో మాలాధారణ చేసి,దీక్షలు చేపట్టారు. ఈ నెల 19 గురువారం నాడు కూడా అనేక మంది అర్ధమండల దీక్షలు చేపడతారని గురు భవానీలు తెలియజేశారు .

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తగరపువలస, సెప్టెంబర్ 18, మనం న్యూస్: 33/11 కేవి చిట్టీవలస సబ్ స్టేషన్ పరిధిలో నిర్వహణ, చెట్లు కొమ్మలు తొలగింపు కారణంగా శుక్రవారం ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జోన్ 3, పోలాకి శ్రీనివాసరావు ఒక ప్రకటన లో తెలియచేసారు. తగరపువలస మెయిన్ రోడ్, చిట్టీవలస, కొత్తపేట, సంతపేట, కొండపేట, బంగ్లామెట్ట, గణేష్ థియేటర్ రోడ్, ఆదర్శనగర్, సప్తగిరి లే అవుట్, లేఔట్, జ్యూట్ మిల్లు క్వార్టర్స్ లైన్, రామన్నపేట, చిల్లపేట, జీరుపేట, వూళ్ళపేట, సంగీవలస, తాటిటూరు, టి.నగరపాలెం, మజ్జివలస, సింగనబంద, లక్ష్మిపురం, విజయరాంపురం, నారాయణరాజుపేట గల ప్రాంతాలకు కు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని కావున వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# నేడు జరగవలసిన నేత్ర వైద్య శిబిరం వాయిదా

**ముంచంగిపుట్టు మండల నేత్రవైద్యాధికారి కిషోర్ కుమార్**

ముంచంగిపుట్టు సెప్టెంబర్ 18(మనం న్యూస్): వైద్యుల సమ్మె కారణంగా నేత్ర వైద్య శిబిరం (క్యాటరాక్ట్ స్క్రీనింగ్ క్యాంప్) వాయిదా పడినట్లు ముంచంగిపుట్టు మండల కంటి వైద్య ప్రత్యేక అదికారి కిషోర్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. విజయనగరం పుష్పగిరి ఆసుపత్రి ఆధ్వర్యంలో నేడు 19 తారీకు గురువారం ముంచంగిపుట్టు సి హెచ్ సి, లబ్బూరు, కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరుగు నేత్ర వైద్య శిబిరాన్ని వైద్యుల సమ్మె కారణంగా డి బి సి ఎస్, డిపిఎం వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. 19 తారీఖున వైద్య శిబిరం ఏర్పాటు చేసి శాస్త్ర చికిత్స నిమిత్తం పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్యులు వైద్య శిబిరం ఏర్పాటుకు ప్రకటనలు ఇచ్చిన విషయం తెలిసిందే. వాయిదా పడ్డ ఈ విషయాన్ని మండల ప్రజలు గమనించవలసిందిగా ఆయన కోరారు.

# స్కూల్ బస్ క్రింద పడి నర్సరీ విద్యార్థి మృతి

తగరపువలస, సెప్టెంబర్ 18, మనం న్యూస్: అభం శుభం ఎరగని చిన్నారి బాలుడ్ని తన స్కూల్ బస్సే మృత్యువు రూపంలో కబలించింది. క్లీనర్ లేకపోవడం, డ్రైవర్ నిర్లక్ష్యం వెరసి నర్సరీ చదువుతున్న బాలుడి ప్రాణాలు తీసింది. భీమిలి మండలం లోని నారాయణరాజు పేటలో స్కూల్ బస్ క్రింద పడి బాలుడు మృతి చెందడం స్థానికంగా విషాదం నెలకొంది. పద్మనాభం మండలం రేవిడి గ్రామానికి చెందిన ఆంధ్రా స్కూల్ లో నర్సరీ చదువుతున్న బాండెపురపు వేణుతేజ (5) స్కూల్ నుంచి బుధవారం సాయంత్రం యధావిధిగా ఇంటివద్ద బస్ దిగి బస్సు వెనక్కి వెళ్ళాడు. అది గమనించని డ్రైవర్ బస్సును రివర్స్ చేసుకుని వెళ్ళిపోయాడు. ఈ క్రమంలోనే బస్సు వెనక చక్రాల క్రింద పడి చిన్నారి బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. బస్ చక్రాలు తలపై ఎక్కడంతో తల నుజ్జు నుజైంది. భీమిలి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. కంటిముందే కన్న బిడ్డ ప్రాణాలు కోల్పోయి విగతజీవిగా పడి ఉండటంతో తల్లిదండ్రులు,స్థానికులు కన్నీరు విలపిస్తున్నారు.

# శ్రీ మారుతి సాయి దుర్గ భజన బృందానికి ఘన సన్మానం

చింతూరు, మనం న్యూస్ సెప్టెంబర్ 18: నవరాత్రుల సందర్భంగా ఎర్రంపేట వినాయక మండపం కమిటీ ఆధ్వర్యంలో భక్తి పాటలతో అలరించిన శ్రీ మారుతి సాయి దుర్గ భజన బృందానికి ఘన సన్మానం జరిగింది. భజన బృందంలోని ప్రముఖులు కృష్ణార్జునరావ్, కోట్ల బాబ్జి, రవి శంకర్, సత్యనారాయణ, నరసింహారావు, ఈశ్వరరావు, మోహన్ రావు, రాఘవులు, శ్రీను లకు ప్రత్యేకంగా శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా వినాయక మండపం అధ్యక్షులు కట్ట వెంకన్న మాట్లాడుతూ, "మన సాంప్రదాయాన్ని, కట్లు, కట్టుబాటులను భజన బృందం ద్వారా కొనసాగిస్తూ భక్తులకు భక్తి స్ఫూర్తిని అందించడం ఆనందకరమని" పేర్కొన్నారు. వీరి సేవలు రాబోయే తరాలకు కూడా



ప్రేరణగా నిలుస్తాయని, హిందూ సంప్రదాయ అభివృద్ధికి మరింత తోడ్పాటును అందించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎర్రంపేట మండపం కమిటీ సభ్యులు పాల్గొని భజన బృందాన్ని సన్మానించారు.

# జిడిపండ్లు రసం ప్లాంట్ ఏర్పాటుకు కృషి

**గందం ఆగ్రో సి యు సునీత వెల్లడి**

**రైతులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్రమెది పుట్టిన రోజు వేడుకలు**




గొలుగొండ సెప్టెంబర్ 18 మనం న్యూస్:-జీడి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఉద్దేశంతో గందం ఆగ్రో సిఇఓ సునిత 123 ఎఫ్ పి ఓ జిడి ఉత్పత్తి రైతులతో గొలుగొండ మండలం నాగన్న దొరపాలెం గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ జిడితోటలో జిడిపిక్కలు సేకరించి పండ్లు వదిలేయడం వలన రైతులు నష్టపోతున్నారని,ఇకపై జిడిపండ్లు ద్వారా రసం సేకరించి రైతులకు లాభం చేకూరే విధంగా కాజల్ ఆపిల్ జ్యూస్ మార్కెట్లో లోకి తీసుకువస్తామన్నారు. నాబార్డు బ్యాంకు సహకారం తో 2 కోట్ల రుపాయలుతో జిడిపండ్లు సేకరించేందుకు ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తామని తద్వారా రైతులకు లాభం చేకూరుతుందనిన్నారు. అనంతరం గతవారం పడిన వర్షాలకు రైతులు తయారు చేసిన జిడిపప్పు పాడైయిపోవడం తో భారిగా నష్టం ఏర్పడిందని గుర్తించిన అమె జిల్లా కలెక్టర్ తో మాట్లాడి నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టిన రోజు సందర్భంగా రైతుల తో కలిసి గందం ఆగ్రో సీఈవో సునిత అద్యరంలో కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో 123 ఎఫ్ పి ఓ సి ఈ ఓ వెంకటరమణ,, అద్యక్షుడు వరహాలు బాబు,లిఫ్ట్ ఎన్జీవో గబ్బాడ ప్రసాద్, పలువురు రైతులు పాల్గొన్నారు.



# రేపటి నుంచి మూడు రోజుల పాటు ఫిజీషియన్ల వార్షిక సదస్సు

**సదస్సులో ప్రసంగించునున్న 60 మంది ప్రముఖ వైద్యులు**

**ఏడు రాష్ట్రాల నుంచి 1200 మందికి పైగా పాల్గొననున్న వైద్యులు**

**ఆంధ్ర ప్రదేశ్ ఫిజీషియన్ల సంఘం అధ్యక్షులు, కాన్ఫరెన్స్ చైర్మన్ డాక్టర్ కే రాంబాబు**



విశాఖపట్నం సెప్టెంబర్ 18: మనం న్యూస్

సౌత్ జోనల్, సౌత్ మిడ్ జోనల్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియా వార్షిక సదస్సు ఈనెల 20న విశాఖపట్నంలో ప్రారంభంకానున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ ఫిజీషియన్ల సంఘం అధ్యక్షులు, కాన్ఫరెన్స్ చైర్మన్ డాక్టర్ కే రాంబాబు తెలిపారు. విమ్స్ సమావేశ మందిరంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 20 నుంచి 22 వరకు మూడు రోజులు పాటు నగరంలో వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరినాలో ఈ సదస్సు జరగనుందన్నారు. సౌత్ జోన్ ఫిజిషియన్ సదస్సు విశాఖలో జరగడం ఇదే మొదటిసారన్నారు. ఈ సదస్సులో దేశవ్యాప్తంగా ఉన్న 60 మందికి పైగా ప్రముఖ వైద్యులు ఈ మూడు రోజులు సదస్సులో ప్రసంగించునున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్నాటక రాష్ట్రాలతో పాటు లక్షదీవులు, పాండిచ్చేరి నుంచి 1,100 నుంచి 1200 మంది వైద్యులు పాల్గొంటారని అంచనా వేస్తున్నామన్నారు. మూడు రోజులు పాటు నిర్వహించే ఈ సదస్సులో వైద్యులకు.. వైద్య విద్యార్థులకు వైద్య విధానంలో వచ్చిన మార్పులు, నూతన పద్ధతులు తదితర అంశాలు గురించి వివరిస్తారన్నారు. ఈ సదస్సులో పోస్టుగ్రాడ్యుయేషన్ విద్యార్థులకు గోల్డ్ మెడళ్లు, అవార్డులు అందజేయనున్నామన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఈ సదస్సులో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో సౌత్ జోన్ నుంచి ఏ ఐ జి చైర్మన్ డాక్టర్ నాగేశ్వర రెడ్డి, ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ సెంథిల్ రాజప్ప, బెంగుళూర్ కి చెందిన ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సతీష్ చంద్ర తో పాటు పలు వైద్య విభాగంలో నిపుణులైన వైద్యులు హాజరుకానున్నారన్నారు.

# పేదవాడికి పట్టెడు అన్నం పెట్టడమే ప్రభుత్వ లక్ష్యం

**స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు**





అనకాపల్లి, సెప్టెంబర్ 18 మనం బ్యూరో: పేదవాడికి పట్టెడు అన్నం పెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. బుధవారం ఉదయం నర్సీపట్నం మునిసిపాలిటీలో ఏరియా హాస్పిటల్ వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ తో కలిపి స్పీకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు ఇచ్చిన స్ఫూర్తితో పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని అందులో భాగంగా రాష్ట్రంలో 200 పైగా అన్న క్యాంటీన్ల ద్వారా ఐదు రూపాయలకే పట్టెడు అన్నం పెట్టే ప్రక్రియకు శ్రీకారం చుట్టామని స్పీకర్ అయ్యన్న పాత్రుడు అన్నారు. ప్రతి పేదవాడికి ఉదయం టిఫిన్, మధ్యానం భోజనం, రాత్రికి డిన్నర్ 5 రూపాయలకే ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఈ అన్న క్యాంటిన్ నిర్వహణ బాధ్యతలు హరేరామ హరికృష్ణ సంస్థ చేపట్టినట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో పేదవారి కోసం అన్న క్యాంటిన్లు ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు, జిల్లా కలెక్టర్ తో కలిసి అన్నా క్యాంటీన్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోడపాటి సుబ్బలక్ష్మి, ఆర్డీవో జయరామ్, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, చింతకాయల పద్మవతి, జడ్పిటిసి రమణమ్మ, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# కొత్తూరు, అక్కిరెడ్డిపాలెం పంచాయితీల్లో పరిసరాల పరిశుభ్రత పై అవగాహన

**స్వచ్ఛత హే సేవ కార్యక్రమాలు ప్రతిజ్ఞ లు**

అనకాపల్లి, సెప్టెంబర్ 18 (మనం ప్రతినిధి): మండలంలోని అక్కిరెడ్డిపాలెం, కొత్తూరు గ్రామాల్లో సర్పంచ్ లు చప్పారాపు లక్ష్మి ప్రసన్న వరహాలు బాబు, సాలపు శాంతి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు సుభాష్, ఏ నిర్మల సాయి, టీవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛత హే సేవ కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లు, కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామ ఆరోగ్యం కై నడుం బిగించి దేశ ఆరోగ్య అభివృద్ధిలో ముందుకు సాగిపోవుటకు గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత పై శ్రద్ధ వహించాలని గ్రామంలో ప్రతి ఇల్లు, పరిసరాలు అన్ని శుభ్రంగా ఉంచాలని అవగాహన కల్పించారు. గ్రామంలో పరిసరాలను తడి చెత్త, పొడి చెత్త వేరు చేస్తూ అంటురోగాలు నివారిస్తూ గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతి కుటుంబాన్ని పాలి భాగస్తులను చేయాలన్నారు. ఈ సందర్భంగా అందరి చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ లు చప్పారాపు లక్ష్మి ప్రసన్న వరహాలు బాబు, సాలపు శాంతి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు సుభాష్, ఏ నిర్మల సాయి, టీవీ సత్యనారాయణ గ్రామ పెద్దలు ప్రజలు సచివాలయం సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

